

# చైతన్యరథం

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ సమన్యాయం. హక్కులు కల్పించిన అంబేద్కర్‌ను స్మరించుకుందాం. ఉన్నతమైన రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం.



వాతావరణం
31° 24°-32°
గాలిలో తేమ 86%
పాడిగానే ఉంటుంది
గురు 30° శుక్ర 32° శని 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# భవిష్యత్తు భారత్‌దే

## నీతి ఆయోగ్‌కు చంద్రబాబు విజన్

"దేశ సమగ్రాభివృద్ధికి మూడు అంశాలపై దృష్టి సారించాల్సి వుంటుంది. డిజిటల్ టెక్నాలజీ, డెమోగ్రాఫిక్ డివిడెండ్, పబ్లిక్ పాలసీ (డిడిపి) ఫార్ములా అనుసరించాలి. రానున్న 25 సంవత్సరాలలో దేశం అగ్రగామి అవుతుంది." అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. నీతిఆయోగ్ ఛైర్మన్ పరమేశ్వరన్ అయ్యర్ తో మంగళవారం భేటీ అయిన చంద్రబాబు తన అభిప్రాయాలు పంచుకున్నారు.

> "ప్రపంచవ్యాప్తంగా భారతీయులు అన్ని రంగాలలో రాణించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. డెమోగ్రాఫిక్ మేనేజ్మెంట్ చేస్తూ మంచి విధానాల రూపకల్పన చేసుకోవాలి. అందుకు అనువైన సమయం ఇది. ప్రధాని నరేంద్రమోదీ సమర్థ నాయకత్వంలో దేశం ముందడుగు వేస్తోంది. - చంద్రబాబు నాయుడు

ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలోనే పనిచేసే యువశక్తి అధికంగా వుందని చంద్రబాబు చెప్పారు. అన్ని రాష్ట్రాలలో అదేవిధంగా వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలలో 5 కోట్ల మంది భారతీయులు వివిధ రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. ఆ యువశక్తిని సద్వినియోగపరచుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకునే సమర్థ నాయకత్వం పెంపొందించుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆ దిశగా భారతదేశం ఇప్పటికే ముందడుగు వేసిందని చెప్పారు. రానున్న 25 సంవత్సరాలలో భారతదేశం ప్రపంచంలో మొదటి లేదా ద్వితీయ స్థానానికి చేరుకోగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. డెమోగ్రాఫిక్ మేనేజ్మెంట్ చేస్తూ మంచి విధానాల రూపకల్పన చేయగలిగితే మరో వందేళ్లపాటు దేశం అదే స్థానంలో కొనసాగగలదని ధీమా వ్యక్తం చేశారు. అన్ని దేశాలలో భారతీయులదే పైచేయి అవుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనకు తాను, తన బృంద సభ్యులు సహకారం అందించగలమని హామీ ఇచ్చారు. చంద్రబాబు విజన్ పట్ల నీతి ఆయోగ్ ఛైర్మన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చంద్రబాబు వంటి నాయకుల అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

జయహో బీసీ నినాదం టీడీపీ నుంచి కాపీ కొట్టినట్లు భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 90% | 6% | 4% |

రేపటి ప్రశ్న : ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు సమంజసమేనా?

**చైతన్య దీపిక**



ఏం చెప్పమంటావ్ వొదినా మా కష్టాలు? ఒకటా? రెండా?

## దక్షిణ కోస్తాకు తుఫాను ముప్పు

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్ప పీడన ద్రోణి మరింత బలపడినట్టు భారత వాతావరణ విభాగం (ఐఎండి) తెలిపింది. ఇది క్రమంగా వాయుగుండంగా మారే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. వాయువ్య దిశగా కదులుతూ కోస్తాంధ్ర, తమిళనాడు తీరానికి దగ్గరగా వస్తూ బుధవారం ఉదయానికి తుఫానుగా మారే అవకాశం ఉందని ఈఎండి పేర్కొంది. ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలు, రాయలసీమలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే 8 నుంచి 10వ తేదీ వరకు దక్షిణ కోస్తా, తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయి. ప్రత్యేకించి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు తిరుపతి, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లో వర్షాలకు ఆస్కారం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

ప్రజావాణి పేజీ 9



చంద్రబాబుతోనే బీసీలకు పూర్వ వైభవం: అయ్యన్న

జాతీయం పేజీ 11



అంబేద్కర్ కృషి మరువలేనిది

క్రీడలు పేజీ 13



టీమిండియా ఆటగాళ్లకు ఐసీసీ షాక్

ప్రత్యేకం పేజీ 14



రుజువు చేస్తారా, పారిపోతారా?: లోకేష్ సవాల్

చైతన్యరథం

https://www.telugudesam.org/

అన్ని రంగాల్లో విఫలమైన వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని ప్రజలే 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనుకుంటున్నారు. అభివృద్ధి కనుమాపు మేరలో కానరావడం లేదు.

- శత్రుచర్ల విజయ రామరాజు, ఎమ్మెల్సీ



ఇదీ సంగతి

పట్టించుకోరేం

## నిరుద్యోగుల చూపు పక్క రాష్ట్రాల వైపు

వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిశ్రమలు లేక చదువు పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని టీడీపీ విజయనగరం పార్లమెంట్ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ధర్నా చేశారు.

సూటి ప్రశ్న

## బీసీలకు ప్రభుత్వం ఏం న్యాయం చేసింది

వైసిపి పాలనలో బీసీ కులాలకు ప్రభుత్వం ఏ విధంగా న్యాయం చేసిందని అరకు పార్లమెంటరీ కార్యదర్శి ఎం అప్పారావు ప్రశ్నించారు. జగన్ పాలన వచ్చిన తర్వాత బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. అలాంటి ప్రభుత్వం ఈరోజు బీసీ గర్జన పేరుతో మరోసారి వెనుకబడి కులాలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. మరోసారి వైసిపి ఉచ్చులో పడొద్దని ఆయన ప్రజలను కోరారు.

న్యాయమెక్కడ

## వైసిపి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

వైసిపి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఇదే కర్మ మన రాష్ట్రానికిలో భాగంగా గజపతినగరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. బీసీలకు జగన్ చేసిందేమీ లేదన్నారు. వారంతా ఇదేం కర్మ అంటున్నారని చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు.



# రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ చేసిన ఘనత వైసీపీదే

- ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది
- పాలకొండ టిడిపి ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ

రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా ఆయన సీతంపేట మండలం కొండాడ, పెద్దగూడ, మేడ వబ్బంగి గ్రామాల్లో పర్యటించారు. నిత్యావసరాలపై ప్రభుత్వం బాదుడే బాదుతూ ప్రజల సడ్డి విరగ్గొడుతోందని విమర్శించారు. రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారనీ, అభివృద్ధి లేని రాష్ట్రమైందని, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక దొరకడం లేదని, మధ్యలో నాయకులు మాఫియాలా తయారై ఇసుక అందనీయడం లేదని ఆరోపించారు. అవినీతి అనకొండలా మారిందని, కరెంటు ధరలు షాక్ కొడుతున్నాయని, వీటిన్నింటి నుంచి రాష్ట్ర ప్రజలు విముక్తుల కావాలన్నా, రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని, ప్రజలంతా ఆ దిశగా ఆలోచించి, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వానికి పట్టం కట్టాలని జయకృష్ణ కోరారు.

# వైసీపీ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి: రవికుమార్

రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాను అమలు చేయాలని జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్రంలో బీసీ వర్గాలకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. రాష్ట్రంలో యూనివర్సిటీ గ్రాంట్లు విద్యార్థులకు మంజూరు చేయడం లేదని దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం ఎటువంటి ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అభయం

## సమస్యల పరిష్కారానికి కృషి

ముఖ్యంగా ప్రభుత్వం మూడున్నర ఏళ్లుగా నిరుద్యోగులకు ఎటువంటి ఉపాధి మార్గం చూపించడం లేదని రవికుమార్ వాపోయారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



## వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి: బండారు

సబ్బవరం మండలంలోని మొగలిపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీడీపీ నాయకులు గ్రామంలో పర్యటించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ సీ గండి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని బండారు కోరారు. అనంతరం గండి రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మినాయుడు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. రానున్న రోజుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని కాపాడాలని కోరారు. ఎంపీటీ సి తమరాన సన్యాసమ్మ, మాజీ ఎంపీపీ గండిదేముడు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గండి ముత్యాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



LISTEN

జామదలపాలెంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికిలో టిడిపి అనకాపల్లి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, కశింకోట మండల అధ్యక్షుడు కాయల మురళి పాల్గొన్నారు. స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

టిడిపి నాయకులు, కార్యకర్తలపై వైసిపి నేతలు దాడులకు పాల్పడితే సహించేది లేదు. అధికార పార్టీ నాయకులకు అధికారులు, పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు.
- గన్ని వీరాంజనేయులు, టిడిపి జిల్లా అధ్యక్షులు



అక్రమాలు

విసిగిపోయి

## అరాచక పాలన ముగింపు కోసం ఎదురుచూపు

వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలయిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బడేటి చంటి ధ్వజమెత్తారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం స్థానిక 42వ డివిజన్ కొత్తపేట పాత వాటర్ ట్యాంక్ నుంచి ప్రారంభమైంది. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని అన్నారు.

అసహనం

## రాష్ట్రంలో నిరంకుశ పాలన: వనమాడి

రాష్ట్రంలో జగన్ నిరంకుశ పాలన కొనసాగుతుందని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండబాబు మాట్లాడుతూ అంబేద్కర్ మార్గం ఆచరణీయమని అన్నారు. మోకా ఆనంద్ సాగర్, పేరాభక్తుల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పోరాటం

## మండపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని మంగళవారం మండపేట నియోజకవర్గ శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ఆదేశాలతో అంగర గ్రామంలో ప్రారంభించారు. 66 కుటుంబాలకు చెందిన వారిని కలిసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించారు. క్లస్టర్ ఇన్‌చార్జి పుట్టాల శ్రీనివాస్, యూనిట్ ఇన్‌చార్జి ఆచంట త్రిమూర్తులు, మత్స గంగరాజు, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు అవసరం

-సామాన్యుల జీవితం దుర్భరం
-మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

రాష్ట్రంలో సీఎం జగన్ పాలన సామాన్యుల జీవితాన్ని దుర్భరం చేసిందని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు విమర్శలు గుప్పించారు. భీమడోలు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నియోజకవర్గంలో జరగనున్న "ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం జరగనున్నందున విధి విధానాలు తెలియజేశారు. బిసి విభాగ నాయకులు గన్నిని పార్టీ శ్రేణులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.




LISTEN

సిఎం జగన్ పాలనలో ప్రతి ఒక్క కుటుంబం ఇబ్బంది పడుతుందని, రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవసరం ఉందని గన్ని అన్నారు. కార్యక్రమంలో శిరిబత్తిన వీరవెంకట సత్యన్నారాయణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మహాశయుడు అందరికీ చెందిన మహానుభావుడు

రాజ్యాంగం ద్వారా మనకు, మనదేశానికి దిశ నిర్దేశాలు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహాశయుడు, అందరికి చెందిన మహానుభావుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.

ఆగ్రహం

## రాష్ట్రంలో జగన్ నిరంకుశ పాలన

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.మన రాష్ట్రంలో తప్ప మిగిలిన 28 రాష్ట్రాల్లో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. మన రాష్ట్రంలో జగన్ నిరంకుశ పాలన కొనసాగుతోందని రాజమండ్రిలో టిటిపి నేతలు ఆరోపించారు.

ఆవేదన

## బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై పూలే విగ్రహం వద్ద నిరసన

అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద "ఇదేం ఖర్మ - మన బిసి"లకు కార్యక్రమంలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పూలే విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ, బిక్కవోలు మండల బిసి నాయకులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



LISTEN

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అనపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

చైతన్యరథం



వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రమంతా అంధకారం అలముకుంది. జగన్ అసమర్థతతో చాలా కంపెనీలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయి. అభివృద్ధి కుంటుపడింది.

– బచ్చుల అర్జునుడు, టీడీపీ గన్నవరం ఇన్‌చార్జి

https://www.telugudesam.org/

# బడుగులకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన ఎన్టీఆర్: కొనకళ్ల

ఆందోళన

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ఎన్టీ రామారావు స్థానిక సంస్థల్లో బడుగు బలహీన వర్గాలకు 22 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయ భవిష్యత్తుకు పునాది వేశారని కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు అన్నారు. అంబేద్కర్ వర్థంతి పురస్కరించుకొని స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొనకళ్ల మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం టీడీపీ కొనసాగించిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కడమే కాక. బీసీలను విడగొట్టి కులాల మధ్య చిచ్చుపెట్టే కుతంత్రాలు చేస్తుందని దుయ్యబట్టారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి. వారి అభ్యున్నతిని వెనక్కి నెట్టివేసిన చరిత్రహీనుడు జగన్ అని విమర్శించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అకృత్యాలను అన్యాయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో దాస్. ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆలకించాలని

## అంబేద్కర్‌కు వినతి

మచిలీపట్టణంలో మంగళవారం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర. మాజీ ఎంపీ కొనకళ్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్థంతి కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వ అకృత్యాలపై వినతి పత్రం అందజేశారు.



LISTEN

అంబేద్కర్ వర్థంతి పురస్కరించుకుని నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా పెడన ప్రధాన సెంటర్‌లో మంగళవారం ర్యాలీగా వెళ్తున్న టీడీపీ పెడన నియోజకవర్గ నాయకులు కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

నిరసన

## బీసీలకు ఏం చేశారని మహాసభలు పెడుతున్నారు : టిడిపి

బీసీలకు ఏం చేశారని మహాసభలు నిర్వహిస్తున్నారని టిడిపి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అవనిగడ్డలోని రాజీవ్ చౌక్‌లో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ టిడిపి హయాంలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లను. చేయూత పథకం ద్వారా వృత్తిదారులకు సబ్సిడీ రుణాలను అందించారని పేర్కొన్నారు. జగన్ ఆ ఆదరణ పథకాన్ని రద్దు చేశారని మండిపడ్డారు. బీసీలకు మంచి రోజులు మళ్లీ రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర బీసీ సంఘం అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రావడం బీసీలకు పట్టిన ఖర్మ అన్నారు. సంప్రదాయ మత్స్యకారుల సంఘం ప్రధాన కార్యదర్శి లఖనం నాగాంజనేయులు మాట్లాడుతూ టిడిపి హయాంలోనే బీసీలకు రాజ్యాంగబద్ధ పదవులు ఇచ్చారన్నారు. టిడిపి అవనిగడ్డ నియోజకవర్గ బీసీ కన్వీనర్ నాగిడి తాతారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని బీసీలకు అన్యాయం జరిగిందన్నారు.

సంక్షిప్తంగా..

దార్శనికుడు

## పత్తిపాడులో అంబేద్కర్‌కు ఘన నివాళి

పత్తిపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద్ద రత్తయ్య ఆదేశాల మేరకు గుంటూరు రూరల్ 41వ డివిజన్‌లో మంగళవారం అంబేద్కర్ వర్థంతి నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు బుర్రి సురేష్ ఆధ్వర్యంలో తొలుత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'ఇదేం ఖర్మ' కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవాతత్పరుడు

## అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ కృషి

అంటరానితనం. కుల నిర్మూలన కోసం ఎంతో పాటుపడిన వ్యక్తి అంబేడ్కర్ అని నాయకులు కొనియాడారు. అంబేడ్కర్ 6వ వర్థంతి సందర్భంగా టీడీపీ పిడుగురాళ్ల పట్టణ టీడిపి కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నివాళులర్పించారు. టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

సంఘసేవకుడు

## గన్నవరంలో అంబేద్కర్ వర్థంతి

అంబేద్కర్ వర్థంతి కార్యక్రమం గన్నవరంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు. మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమా. గన్నవరం టౌన్ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్. సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



కార్మిక సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. సివిల్ సప్లయిస్ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.
– గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి

ఇలాగైతే ఎలా

ఇదేం న్యాయం

## బీసీలకు ఒక్క పథకమూ పెట్టలేదు

ప్రకాశం జిల్లా, గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ బీసీ నేతలు నిరసన చేపట్టారు. జగన్ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావస్తున్న బీసీల కోసం ఒక్క సంక్షేమ పథకం కూడా పెట్టలేదని టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' వాల్ పోస్టర్‌ను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

తెలుసుకోండి

## టీడీపీ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం

'ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలంలోని మాదన్నగారిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందని బీసీ సభ నిర్వహిస్తారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం దక్కిందని అన్నారు. స్థానికులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

సుఖీభవ

## 350మంది పేదలకు అన్నదానం

నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌లో మంగళవారం 350మంది పేదలకు దాతలతో కలిసి అన్నవితరణ చేశారు. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములై తమకు సహకరించిన దాతలకు నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.




LISTEN

నెల్లూరులో జరిగిన టీడీపీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అజీజ్, బీసీ జనార్దన్ తదితరులు

# నానాటికీ దిగజారుతున్న వైసీపీ ప్రభుత్వ పాలన

ఏం చేద్దాం

నెల్లూరు జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గురించి, ఓటర్ల జాబితా గురించి, జిల్లాలో నెలకొన్న సమస్యల గురించి, జిల్లావ్యాప్తంగా టీడీపీ నేతలపై జరుగుతున్న దాడుల గురించి చర్చించారు. టీడీపీ నాయకులపై పెట్టిన కేసులను పట్టించుకోని అధికారులపై ప్రైవేటు కేసు వేయాలని, సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని తెప్పించుకుని, న్యాయపరంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. రాష్ట్రంలో రోజు రోజుకూ జగన్ పాలన అధ్వానంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, నియోజకవర్గ ఇన్‌చార్జీలు కురుగొండ్ల రామకృష్ణ, బొల్లినేని రామారావు, పాశం సునీల్, నెలవల సుబ్రహ్మణ్యం, మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు.

నిలదీత

## ఏం చేశారని 'బీసీ గర్జన' చేపట్టారు

బీసీలకు వైసిపి ప్రభుత్వం ఏం చేసిందని బీసీ గర్జన చేపట్టిందని టీడీపీ నేతలు ప్రశ్నించారు. తెలుగు దేశం పార్టీ హయాంలోనే బీసీలకు న్యాయం జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదని పేర్కొన్నారు.




LISTEN

ప్రకాశం జిల్లా, ఒంగోలులోని సంతపేటలో టీడీపీ బీసీ నాయకులు కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన బీసీలకి' కార్యక్రమం చేపట్టారు. ఎమ్మార్వో ఆఫీసు వద్ద నిరసన చేపట్టారు.

## సిగ్గులేకుండా 'జయహో బీసీ సభ' ఎలా నిర్వహిస్తారు

జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలను అణగదొక్కుతూ, వారిపై అక్రమ కేసులు బనాయించి, ఇప్పుడు 'జయహో బీసీ' అంటూ సిగ్గుమాలిన కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని టీడీపీ బీసీ నాయకులు కప్పిర శ్రీనివాసులు ప్రశ్నించారు. ఒంగోలులో టీడీపీ మంగళవారం 'ఇదేం ఖర్మ మన బీసీలకి' కార్యక్రమం చేపట్టారు. నాయకులంతా కలిసి సంతపేట ఆంజనేయస్వామి గుడి నుంచి కాలినడకన తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాలన తీరును గమనించి, రాష్ట్రానికి పట్టిన ఖర్మను వదిలించుకోవాలి.

- పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి



సంక్షిప్తంగా..

ఆగ్రహం

## బీసీలను అణగదొక్కుతున్న వైసిపి

టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, నాయకుడు కస్తూరి విశ్వనాథనాయుడు ఆదేశాల మేరకు మంగళవారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైల్వేకోడూరులో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలను సీఎం జగన్ అణచి వేస్తున్నాడని, త్వరలో ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు.

అంజలి

## జమ్మలమడుగులో అంబేద్కర్ వర్ధంతి

జమ్మలమడుగులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. నాయకులు జంబాపురం రమణారెడ్డి, కొండయ్య యాదవ్, మల్లికార్జున, జయచంద్ర, నెల్సన్ కుమార్, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్సాహం

## కడపకు సీఎం వస్తున్నారని పోలీస్ ఓవరాక్షన్

కడపలో సీఎం జగన్ పర్యటన సందర్భంగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. 26వ డివిజన్ మసాపేటలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివకు సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు పోలీసులు నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ మసాపేటలో అక్రమంగా ఇళ్లను కూల్చారని, బాధితులతో కలిసి సీఎం జగన్‌కు అర్జీ ఇస్తామన్నారు. టిడిపి ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికీ 3 సెంట్లలో ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు.



LISTEN

ముఖ్యమంత్రి కడప పర్యటన నేపథ్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్‌కు మంగళవారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు.

విమర్శ

## బీసీలకు తీరని ద్రోహం : శ్రీనివాసులురెడ్డి

బీసీలకు వైసీపీ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందని, పేరుకు మాత్రం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, నిధులు, కుర్చీలు లేవని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కడపలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీలకు అండగా ఉంటానన్న సీఎం జగన్ వారిని అన్ని రకాలుగా మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుంచి కలెక్టర్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలు తెలియజేయండి : తిప్పేస్వామి

మడకశిరలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి',
టీడీపీలోకి వైసీపీ నేతలు

వైసీపీ ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తెలియజేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. మడకశిర నియోజకవర్గం చందకచర్ల పంచాయతీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి 9261292612 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకను తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా తండా తిప్పే నాయక్ వైసిపి నుంచి మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగేగౌడ, క్లస్టర్ ఇంచార్జ్‌లు నాగరాజు, కన్నా, మాజీ సర్పంచ్ అంజి, జిల్లా ఎస్సీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాధాకృష్ణ, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, సుబ్బారెడ్డి,జిల్లా సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బారాయుడు, మల్లికార్జున,బాలేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన

## రాప్తాడులో ప్రదర్శన

రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, తూముచర్ల గ్రామంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వ పనితీరును స్థానికులకు తెలియజేశారు.



LISTEN

'ఇదేం ఖర్మ బీసీలకు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైల్వే కోడూరులో టిడిపి నాయకుల నిరసన ప్రదర్శన

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

బలహీన వర్గాలంటే అది నుంచే వైఎస్ కుటుంబానికి కక్ష. అందులో భాగంగానే బిసిలకు టిడిపి అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ నిలిపివేసింది. జగన్ బిసిలకు ఏమి చేశారు.

-అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు





ప్రభుత్వం హెచ్చెల్సీ కాలువను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, లక్షల మంది రైతులు దీని మీద ఆధారపడి ఉన్నారని పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసిపి షో అట్టర్‌ఫ్లాప్

## రాయలసీమలో కాదు.. ఢిల్లీలో గర్జన చేయాలి

రాయలసీమను అభివృద్ధి చేయని సీమ ద్రోహులు మీరంటూ పయ్యావుల కేశవ్ ధ్వజం

వైసిపి నాయకులు చేయాల్సింది రాయలసీమ గర్జన కాదని, ఢిల్లీలో గర్జన చేసి చూపాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సవాల్ చేశారు. కర్నూలులో వైసిపి నిర్వహించిన సీమ గర్జనపై మీడియా సమావేశం నిర్వహించిన పయ్యావుల కేశవ్ వేదికపై ఆ పార్టీ నాయకుల హడావుడి తప్ప, కింద జనం లేరని విమర్శించారు. గేట్లు మూసి జనాన్ని ఆపాలని చూసినా, గేట్లు తోసేసుకుంటూ ప్రజలు వెలుపలికి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడిందంటే ఈపాటికే వైసీపీ నాయకులకు అర్థమయ్యే ఉంటుందన్నారు. రాయలసీమలో మూడు సీట్లు మినహా అన్నిచోట్లా వైసిపిని గెలిపిస్తే, సీమకు ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు.  హైకోర్టును కర్నూలులో పెడతామంటే మిమ్మల్ని అడ్డుకున్నదెవరు? మూడున్నరేళ్లలో ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారన్నారు.  రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఇచ్చిన నిధులను సైతం కాజేసింది మీరంటూ వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించారు. నీళ్ళు, నియామకాలు, నిధులు ఇస్తేనే రాయలసీమ అభివృద్ధి సాధ్యం, వీటిలో ఏ ఒక్కటైనా సాధించారా అంటూ పయ్యావుల కేశవ్ ఆరోపించారు. రాయలసీమను అభివృద్ధి చేయని సీమ ద్రోహులు మీరంటూ ఆయన ధ్వజమెత్తారు. రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మీటింగ్ పెట్టుకొని ఎంతో చేశామని చెబుతుంటే వింటున్న ప్రజలు అమాయకులు కాదని ఆయన అన్నారు. రాయలసీమలో ఒక్క పరిశ్రమనైనా తీసుకరాగలిగారా అన్నారు.  రాయలసీమలో చంద్రబాబు పట్టిసీమ ప్రాజక్టును ఎందుకు కట్టలేదని వైసిపి నాయకులు వేదికమీద మాట్లాడుతున్నారంటే వీళ్లకు ఏపాటి అవగాహన ఉందో తెలుస్తోందన్నారు.

ఆందోళన

## చీపురుపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

వైసిపి పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలును నిరసిస్తూ, చీపురుపల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన బీసీలకు అని చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద చేస్తున్న దీక్షను చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కిమిడి నాగార్జున ప్రారంభించారు. ముల్లు రమణ, వెంపడాపు రమణమూర్తి,గవిడి సూర్యనారాయణ,పనస మణికంఠ, రేగిడి వాసు,జమ్ము శంకర్,మహంతి సూర్యారావు,కమ్మండి శ్రీరాములు, పైల త్రినాధ్,కుమారపు రమణ, బుజ్జి,పిన్నింటి శివ,అంబళ్ళ ఆది,తదితరులు దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు, తదితరులు పాల్గొన్నారు

ఆశయం

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజ్యాంగం ద్వారా మనకు, మనదేశానికి దిశ దశ నిర్దేశాలు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ చూపిన మార్గం ఆచరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



పరిశీలన

## నిరాదరణకు గురైన హెచ్చెల్సీ: కేశవ్

అనంతపురంలో కణేకల్ చెరువును కాల్వ శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే కేశవ్ పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం హెచ్చెల్సీ కాలువను పూర్తిగా నిర్వీర్యం చేసిందని లక్షల మంది రైతులు దీని మీద ఆధారపడి ఉన్నారన్నారు. ఆఖరికి గేట్లు కూడ పైకి క్రిందకు ఎత్తలేని పరిస్థితి ఉందని అన్నారు. రాయలసీమ ప్రాజెక్టులపై తెలుగుదేశం పార్టీ పోరు ప్రకటించింది. ప్రాజెక్టుల పేరుతో పాదయాత్ర కూడ చేయబోతున్నామన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి బిసిల ద్రోహి: తంగిరాల సౌమ్య

బిసిలకు అండగా ఉంటామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని జగన్ మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ఖండిస్తూ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతం ఆమె మాట్లాడుతూ ఈ మూడున్నర ఏళ్లలో ఒక్కరికి అయినా కార్పొరేషన్ సబ్సిడీ లోన్లు ఇచ్చారా అని సూటిగా ప్రశ్నించారు. బీసీలలో అనేక మంది చేతివృత్తి వారు ఉంటారు. గత టిడిపి పభుత్వంలో  హయాంలో చంద్రబాబు బీసీలకు ఆదరణ పథకం ద్వారా వారి వృత్తులకు తగిన పనిముట్లు అందచేశామన్నారు. జగన్ బిసిలను బానిసలుగా చూస్తారని అన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టిడిపి నాయకులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1943



రాయపాటి సాంబశివరావు జన్మదినం. పిన్నవయసులోనే రాజ్యసభలో అడుగు పెట్టారు. 5సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.

40 వసంతాల తెలుగుదేశం

## చైతన్యరథం

బుధవారం, 7 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



1989లో నిర్వహించిన టీడీపీ కార్యవర్గ సమావేశంలో నాయకులకు దిశానిర్దేశం చేస్తున్న పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు

## కర్నూలులోనూ వైసీపీకి భంగపాటే

అధికార పార్టీ వైసీపీ మరోమారు అభాసుపాలైంది. రాష్ట్రానికి విశాఖే రాజధాని అంటూ ఆర్భాటంగా ఏర్పాటు చేసిన 'గర్జన' పొలిమేరలు కూడా దాటకపోవడంతో వైసీపీ ఉత్తరాంధ్ర నాయకులు, శ్రేణులు నీరుగారిపోయాయి. ఇంతలో కర్నూలు జిల్లాలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనకు జనం పోటెత్తారు. దీంతో వైసీపీ నేతలకు ముచ్చెమటలు పట్టాయి. కర్నూలోనైనా గర్జించాలని ఆశించి మరోమారు భంగపడ్డారు. వాస్తవానికి కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు మద్దతుగా ఈనెల 25న రాయలసీమ గర్జన జరగాలి. కానీ, చంద్రబాబు రోడ్ షోలకు జనసంద్రం తరలిరావడంతో బెంబే లెత్తిన వైసీపీ ముందుగానే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఇందుకోసం ప్రభుత్వ పెద్దలు రంగంలో దిగి జన సమీకరణ, గర్జన సక్సెస్ బాధ్యతలను రాయలసీమలోని మంత్రులు, ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాళ్లంతా పొదుపు సంఘాలు, విద్యా సంస్థలపైన పడ్డారు. హుకుం జారీ చేసి విద్యాసంస్థల బస్సులను అధీనంలోకి తీసుకున్నారు. విద్యార్థులను భారీగా తరలించాలని, ఒక్కో పొదుపు సంఘం నుంచి ఐదుగురిని పంపాలని మౌఖికంగా ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్ స్తారని మొదట్లో భావించినా ఆయన తరపున ప్రభుత్వ సలహా దారు సజ్జల హాజరయ్యారు. జనం లేక గర్జన సభ నీరుగారి పోవడంతో వైసీపీ నేతలు డీలా పడిపోయారు. నేతల చప్పటి ప్రసంగాలు వినలేక సభికులు మధ్యలోనే వెళ్లిపోనారంభించారు. వైసీపీ శ్రేణులు దౌర్జన్యకాండకు దిగి వెళ్లిపోతున్న వారిని అడ్డుకున్నా బారికేడ్లు దూకి పారిపోయారు.

## కార్మికులకు కనీస వేతనం కలేనా?


ధరలు పెరిగిపోతున్నాయి. ఆ చార్జీలు, ఈ చార్జీల పేరుతో ప్రభుత్వ బాదుళ్లకు హద్దు ఉండడం లేదు. బైక్ తీయాలంటే భయం. మార్కెట్‌కు వెళ్లాలంటే ఆలోచించు కోవాల్సిన దుస్థితి. పెరిగిన ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఫీజుల సంగతి చెప్పనక్కరలేదు. అడ్డగోలుగా పెరిగిన ఆస్పత్రి బిల్లులు, మందుల ఖర్చులు..వీటన్నిటినీ నెట్టుకురాలేక, చాలీ చాలని జీతాలతో సామాన్యుల జీవనం మరింత దుర్భరంగా మారింది. ఏడున్నరేళ్లలో ధరలు 200 శాతం పెరిగితే కార్మికుల వేతనాల్లో 10% పెరుగుదలైనా లేదు. వేతనాల సవరణకు టీడీపీ హయాంలో సలహా బోర్డు ఏర్పాటైనా, ప్రభుత్వం మారడంతో బోర్డు సిఫారసులన్నీ బుట్టదాఖలయ్యాయి.

## చంద్రబాబు విజన్ 2047 ప్రణాళికపై జాతీయ నేతల ఆసక్తి




ఎస్.ఎస్.ప్రసాద్

ఢిల్లీలో చంద్రబాబునాయుడుకు లభిస్తున్న గౌరవం యావత్ తెలుగుజాతికే గర్వకారణంగా నిలిచింది. జీ 20 సదస్సు సందర్భంగా అఖిలపక్ష సమావేశానికి చంద్రబాబు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలందరూ ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఏపీతో సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీల అధినేతలు హాజరైన వారందరి కంటే మిన్నగా చంద్రబాబుకు గౌరవం దక్కింది. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి శతాబ్ది కాలం పూర్తవుతుంది. అప్పటికి దేశాన్ని



ప్రపంచంలోనే శక్తివంతంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు రూపొందిస్తున్న డాక్యుమెంట్లపై సర్వత్ర ఆసక్తి వ్యక్తమవుతోంది. అధిక జనాభాను వనరుగా మార్చుకుని అభివృద్ధి సాధించవచ్చన్న చంద్రబాబు విజన్ నిజంగా అద్భుతమే. అద్భుతాలు సృష్టించడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు. రెండున్నర దశాబ్దాల క్రితమే చంద్రబాబు రూపొందించిన విజన్ డాక్యుమెంట్, ఇప్పుడు సాకారమై చరిత్రగా అందరి కళ్ల ముందు మెదలాడింది. అదే స్ఫూర్తితో విజన్ 2047 కోసం చంద్రబాబు వద్ద ఎలాంటి ప్రణాళిక ఉందా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నీతి ఆయోగ్ ఛైర్మన్ పరమేశ్వరన్ అయ్యంగార్‌తో సైతం చంద్రబాబు భేటీ అయ్యారు. దేశానికి అత్యంత ఉపయుక్తమైన ప్రణాళిక రూపకల్పనలో ఒక రాజకీయ పార్టీ అధినేత భాగం పంచుకోవడం విశేషం. పార్టీ కార్యక్రమాల్లో తీరిక లేకపోయినా, దేశానికి అవసరమైన విజన్ రూపకల్పనలో సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు లేనప్పటికి ఆయనతో బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల అగ్రనేతలు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే, సీతారాం ఏచూరి, డి.రాజా, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, హర్షవర్ధన్, సీఎంలు నవీన్ పట్నాయక్, స్టాలిన్, మమతా బెనర్జీ పలు విషయాలు ముచ్చటించారు.

WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.
బీసీ కులాల ఫైనాన్స్ కార్పొరేషన్లకు నిధులు కేటాయింపులేదు.
స్వయం ఉపాధి పథకాలు నిలిచిపోయాయి. 'ఇదేం ఖర్మ'.
- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## ఏమన్నారంటే



### ఆంధ్రాను నేరాంధ్రప్రదేశ్‌గా మార్చారు: గోరంట్ల

సుభిక్షమైన ఆంధ్రప్రదేశ్‌ను చివరకు నేరాంధ్రప్రదేశ్‌గా మార్చినందుకు జగన్ సిగ్గుపడాలని మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. భూకబ్జాలు, మైనింగ్ మాఫియా, మాదక ద్రవ్యాలలో ఏపీదే ప్రథమ స్థానం. అక్రమ అరెస్టులతో పరిస్థితి దారుణంగా తయారైంది. ప్రజలు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనుకుంటున్నారన్నారు. ప్రజలలో తిరుగుబాటు మొదలైందన్నారు. జగన్ పాలనలో ఒక్క ప్రాజక్టు అయినా పూర్తయిందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం కనీసం రైతు పండించిన ధాన్యం కొనలేని స్థితిలో ఉందని విమర్శించారు.



### చంద్రబాబుతోనే బిసిలకు పూర్వ వైభవం: అయ్యన్న

చంద్రబాబు సీఎం అయితేనే బీసీలకు పూర్వ వైభవం వస్తుందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. ఐదుగురు రెడ్డి సామంతరాజులు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని, మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని చెప్పారు. మంత్రి ధర్మాన మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ కులాలకు జగన్ ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రోడ్లపై పరదాలు లేకుండా బయటకు వెళ్లలేని జగన్ ఎలా గెలుస్తారో చెప్పాలని అన్నారు. "జగన్ రాసిపెట్టుకో.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు నీ రాజకీయ సమాధి కడతారని. సీఎం చేసినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారు" అని పేర్కొన్నారు.



### రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు: బోండా

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. తెలుగుదేశం హయాంలో ఆంధ్రను అన్నపూర్ణగా అభివర్ధించేవారని, జగన్ పాలనలో క్రైమ్‌కి నెంబర్ వన్ అని నివేదికలు చెబుతున్నాయని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అంతులేని నేరాలు పెరిగిపోయాయని అన్నారు. చివరకు డ్రగ్స్‌కు కేరాఫ్‌గా నిలిచిందన్నారు. మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని నేషనల్ ఉమెన్ కమిషన్ స్పష్టం చేసిందని చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రంలో మహిళకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.



### బిసి సభ కాదది, ద్రోహుల భజన సభ: కొల్లు రవీంద్ర

వైసిపి సర్కార్ తలపెట్టిన 'జయహో బిసి' సభ కాదని, బిసి ద్రోహుల భజన సభ అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. కనీసం బిసిల గురించి సరైన టైటిల్ పెట్టే దమ్ము వైసిపి నేతలకు లేదని, టిడిపి నినాదమైన 'జయహో బిసి'ని కాపీ కొట్టారని అన్నారు. 56 బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సామాజిక న్యాయం చేశామని చెప్పుకుంటున్న జగన్ ఎవరికైనా ఒక్క రూపాయి ఇచ్చారా అని ప్రశ్నించారు. బిసిలకు న్యాయం చేయకపోగా బానిసలుగా చేసుకోవాలని చూస్తున్నారన్నారు. కేసులకు, అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు.

## ఇదేం ఖర్మ




LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అన్యాయాన్ని ప్రశ్నించిన బిసి నేతల ఇళ్లు కూల్చి వేయడం, తోటలు ధ్వంసం చేయడం.

### బిసిలకు బిస్కెట్లు ఇచ్చి, వారి బంగారం కొట్టేశారు

- 30 వేల కోట్ల రూపాయల బిసి సబ్ ప్లాన్ నిధులు మళ్లింపు
- ఎనిమిది వేల ఎకరాల బిసి అసైన్ మెంట్ భూముల కబ్జా
- ఆదరణ పనిముట్లు పంపిణీ రద్దు
- బిసి పారిశ్రామిక రాయితీలు రద్దు
- బిసి బ్యాక్ లాగ్ పోస్టులు రద్దు
- బిసి విదేశీ విద్య రద్దు
- బిసి పెళ్లి కానుకలు రద్దు
- బిసి భవనాలు రద్దు
- బిసి స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు రద్దు
- జీవో నెంబరు 217 ద్వారా మత్స్యకార వృత్తికి ఉరి



LISTEN

రావాల్సిన అన్ని పథకాలు రద్దు చేసి బిసిలను మోసం చేస్తుంది వైసిపి ప్రభుత్వం. బంగారు భవిష్యత్తుతో ఆటలాడు కుంటుంది, 'ఇదేం ఖర్మ'.

# రైతుల గుండెల్లో హడల్

## ప్రభుత్వం ఆదుకోవాలి




ఒకప్పుడు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లలో మాత్రమే వర్షాలు పడేవి. రైతులు ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేసుకునేవారు. కాలం మారింది. ఏ కాలంలో వర్షాలు పడతాయో అర్థంకాని పరిస్థితి నెలకొని ఉంది. అల్పపీడనం ఏర్పడటం, ఆ తరువాత తుఫానుగా మారడం, భారీ వర్షాలు కురవడం తదితర కారణాల వల్ల ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలను రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఆదుకుంటారా అంటే అదీలేదు. లెక్కలు వేసుకుని వెళ్లిపోతున్నారు. వాతావరణాన్నే నమ్ముకుని రైతులు పంటలు పండిస్తున్నారు. ఇప్పుడు వాతావరణం రైతుల పాలిట శాపంగా మారింది. అందిన కాడికి అప్పులు చేసి సాగు చేసిన పంటలకు పెట్టుబడులు పెడితే కనీసం ఖర్చులు కూడా రాని పరిస్థితి. ప్రస్తుత తుఫాను హెచ్చరికలతో రైతుల గుండెల్లో వణుకు మొదలైంది. కారు మబ్బులు కమ్ముకుంటుండటం, చలిగాలుల తీవ్రత పెరగడంతో పంటలకు తెగుళ్ల, పురుగు పడతాయోమోన్న దిగులు కనిపిస్తుంది. ప్రభుత్వం పరిస్థితి బట్టి రైతులను ఆదుకోవాలని, మద్దతు ధర కల్పించాలని వేడుకుంటున్న రైతులకు నిరాశే మిగులుతోంది.



## మహిళ



బాలింతలు రైస్‌కు బదులుగా బార్లీ, బ్రౌన్‌రైస్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. సీజన్ ఫ్రూట్స్, ఆకుకూరలు తప్పకుండా తీసుకోవాలని, మెంతులను ప్రతిరోజు ఏదో ఒక రూపంలో తీసుకోవాలంటున్నారు.

# ప్రకృతికి దేశభక్తి జోడించి

ఎవరి అండా లేకుండా వ్యాపారంలో ఎదిగిన తన తండ్రిని ఆదర్శంగా తీసుకోని వ్యాపారం రంగంలోకి అడుగుపెట్టింది ఢిల్లీకి చెందిన పూజా నాగ్‌దేవ్. యూకేలో కాస్మెటాలజీ చదివింది. తిరిగొచ్చి, నాన్న వ్యాపార బాధ్యతలను స్వీకరించింది. ఆయుర్వేదంపై లోతుగా పరిశోధన ప్రారంభించి, సహజ పదార్థాలతోనే అందానికి మెరుగులు దిద్దాలనుకుంది. ప్రకృతికి దేశభక్తి జోడించి, తన పరిజ్ఞానం, అరోమా థెరపీ జోడించి ఉత్పత్తులు తయారు చేసింది. వివిధ పరీక్షల తర్వాత ఫలితం బాగున్నాక 2007లో 'ఇనాతుర్' ప్రారంభించింది. దీనిలో 'ఇ' ఇండియాకి గుర్తు. నేచర్ నుంచి 'నాతుర్' తీసుకొంది. 'సౌందర్యోత్పత్తుల కోసం వన్యప్రాణుల్ని చంపడం, రసాయనాల్ని ఉపయోగించడం పరిపాటిగా ఉండేది. కొందరు వీటిని వ్యతిరేకించే వారు కూడా. అప్పటికి పెద్దగా ప్రాచుర్యంలేని వీగన్ ఉత్పత్తులపై దృష్టి పెట్టా. ఇవి జంతువులతో నిమిత్తం లేకుండా చేసినవి. పెటా సర్టిఫికేషన్‌ని పొందా. దీంతో త్వరగానే ఆదరణ వచ్చింది. ప్రారంభంలో మార్కెటింగ్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా వెనకడుగు వేయలేదు. ఆ పట్టుదలే తనని 18 దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేర్చింది. వ్యాపారంలో ఏటా కనీసం 30% పెరుగుదల ఉంటోంది. ఇప్పుడు మా వ్యాపారం రూ.50 కోట్లకు పైమాటే!' అని చెబుతోంది పూజ.

**వాస్తవాలు**

మా ఉత్పత్తులు అందాన్ని పెంచుతాయని కాకుండా సహజమైన వాటిని వాడటం వల్ల ప్రయోజనాలేంటో చెప్పే వాళ్లం. నాణ్యతలో రాజీపడే ప్రశ్నేలేదు. దీంతో మొదటి ఏడాదే లాభాలు మొదలయ్యాయి. చేసేపనిపై నమ్మకం ఉంటే ఎవరైనా విజయపథాన సాగొచ్చు.

– పూజా నాగ్‌దేవ్





**ప్రశ్న-సమాధానం**

## రొమ్ములోని ప్రతి కణితి క్యాన్సరేనా?

మనలో చాలా మంది శరీరంలో కణితులు కనిపించగానే అవి క్యాన్సర్‌కు సంబంధించినవేమో అని భయపడిపోతుంటారు. రొమ్ములో చిన్న గడ్డలాంటిది కనిపించినా బ్రెస్ట్ క్యాన్సర్ కావచ్చేమోనని అనుమానపడుతుంటారు. అయితే, వాస్తవంగా శరీరంలో ముఖ్యంగా రొమ్ములో కనిపించే ప్రతీ కణితి క్యాన్సర్ వల్ల ఏర్పడింది కాదని పరిశోధకులు సెలవిస్తున్నారు. రొమ్ములోని ప్రతి కణితి లేదా గడ్డ క్యాన్సర్ కాదు. హానికరం కానీ కణితులు శరీరంలోని అనేక భాగాల్లో అనేక టిష్యూల నుంచి ఏర్పడుతాయి. నరాలు, రక్తం, ఎముకల నుంచి కూడా ఈ రకం ట్యూమర్లు ఏర్పడుతాయి. ఈ తిత్తుల్లో 90 శాతం మనకు హాని చేయనివే ఉంటాయి. తిత్తులు ముఖ్యంగా బినైన్, మాలిగ్నంట్ ప్రీ మాలిగ్నంట్.. మూడు రకాలుగా ఉంటాయి.

## సీతాఫలం పోషకాలు ఘనం

ప్రకృతి ప్రసాదించే అద్భుతమైన పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. సాధారణంగా ఈ పండ్లు సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్య ఎక్కువగా లభిస్తాయి. కొన్ని గుండ్రంగా, కొన్ని హృదయాకారంలో ఉండే ఈ పండ్లను ఇష్టపడని వారెవరుంటారు చెప్పండి. ఎంతో రుచికరంగా ఉండే సీతాఫలాలు ఆరోగ్యానికీ ఎంతో అవసరం. ఇందులో ఎ, సి, బి6 వంటి విటమిన్లతో పాటు కాపర్, పొటాషియం, పీచు వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. చాలా బలహీనంగా ఉండి, ఏ పని చేయడానికి శరీరం సహకరించనివారు సీతాఫలం తింటే మంచిది. ఎందుకంటే ఈ పండులో శరీరానికి శక్తినిచ్చే గుణాలు అధికంగా ఉంటాయి. సీతాఫలం తినడం ఇందులో ఉండే కాపర్ మనం తీసుకునే ఆహారం త్వరగా జీర్ణమవడంలో సహాయపడుతుంది.

**హెల్దీ ఫ్రూట్**

సీతాఫలంలో మెగ్నీషియం కండరాలకు విశ్రాంతి నివ్వడానికి తోడ్పడుతుంది. అలాగే ఈ ఖనిజం గుండె సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఇది శరీరానికి చలువ చేయడంతో పాటు రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు సీతాఫలం సహకరిస్తుంది. అలాగే ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంపై ఏర్పడిన వాపును తగ్గిస్తుంది



**హెల్ప్ డెస్క్**

## అమ్మ కావాలంటే ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి

సాధారణంగా గర్భం దాల్చాక పోషకాహారం మీద దృష్టి పెడుతుంటారు. కానీ వాస్తవానికి ముందే అంటే అండం విడుదలై ఫలదీకరణం చెందిన మొదటి 15 రోజుల్లోనే బిడ్డ శరీర నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మొత్తం తయారవుతుంది. అంటే ముందు నుంచే బరువు, ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బిడ్డ ఎదుగుదలకూ పోషకాలను అందించగలదు. అంతేకాదు, తన శరీరంలో శక్తి నిల్వలు పెంచుకోవడమూ చాలా అవసరం. బీఎమ్ఐ 18 కంటే తక్కువగా ఉన్నప్పుడు చాలా తక్కువ బరువుగా నిర్ధారిస్తారు. కాబట్టి గర్భం దాల్చాలనుకునే మహిళ ఎత్తుకు తగిన బరువు ఉండాలి. ఇలాంటివాళ్లు తమ ఆహారంలో మాంసకృత్తులు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, జింక్, ఒమేగా-3 కొవ్వుల్ని తీసుకోవాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జాతీయం

"దేశంలోకి గుట్టలుగుట్టలుగా మాదక ద్రవ్యాలు తరలి వస్తున్నాయి. స్మగ్లర్లపై గట్టి నిఘా పెట్టాలి. అధికారులకంటే వారేమి తెలివిగల వారు కాదు. కచ్చితంగా దొరుకుతారు.
- నిర్మలా సీతారామన్, ఆర్థిక శాఖ మంత్రి





# విస్తృత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ కృషి మరువలేనిది

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 64వ వర్థంతిని దేశవ్యాప్తంగా 'మహా పరినిర్వాన్ దివస్'గా నిర్వహిస్తున్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు గుర్తు చేసుకొన్నారు. పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులు నివాళులర్పించారు. "మహా పరినిర్వాన్ దివస్ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులర్పించాను. ఆయన లక్షల మందిలో ఆశలు చిగురించేందుకు శ్రమించారు. భారత్ ఎన్నటికీ మర్చిపోలేని ఆదర్శప్రాయమైన రాజ్యాంగాన్ని అందించేందుకు కృషి చేశారు. ఆయన పోరాటాలు లక్షలాది మందికి ఆశాజనకంగా ఉన్నాయి" అని ప్రధాని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లా కూడా అంబేద్కర్‌కు నివాళులర్పిస్తూ ట్వీట్ చేశారు."సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ ఉండేలా ప్రజాస్వామ్య సాధికారతకు అవసరమైన అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించారు" అని పేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ ఆశయాలు, ఉన్నతిని గుర్తుచేస్తూ పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, అధిర్ రంజన్, పలువురు ముఖ్యులు పాల్గొని దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు.

సహాయానికి

## తమిళనాడులో భారీ వర్షాలు, అప్రమత్తం

తుపాన్ ప్రభావం వల్ల తమిళనాడులో భారీవర్షాలు కురుస్తుండటంతో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆరు బృందాలు మోహరించాయి. నాగపట్టణం, తంజావూర్, తిరువరూర్, కడలూర్, మైలాదుత్తురాయ్, చెన్నై ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ బలగాలను మోహరించారు. సహాయ పునరావాస పనులు చేపట్టారు.



దారుణం

## మహిళ తల నరికిన నిందితుడి అరెస్టు

భూవివాదంపై బంధువు (మహిళ) తల నరికిన ఘటన జార్ఖండ్‌లోని ఖుంటీలో జరిగింది. నిందితుడి భార్య సహా ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. బాధితురాలిని నరికి చంపిన తర్వాత, నిందితుడి స్నేహితులు తెగిన తలతో సెల్ఫీ తీసుకున్నారు. బాధితురాలి తండ్రి దేశాయ్ ఫిర్యాదు ఆధారంగా బాధ్యులను అరెస్టు చేశారు.




తప్పు తప్పే

## కోర్టుకు క్షమాపణ చెప్పిన అగ్నిహోత్రి

కార్యకర్త గౌతమ్ నవ్‌లాఖాను బెయిల్‌పై విడుదల చేయడంలో జస్టిస్ ఎస్ మురలీధర్ పక్షపాతంతో వ్యవహరించారని తాను చేసిన వ్యాఖ్యలకు 'ది కశ్మీర్ ఫైల్స్' డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి ఢిల్లీ హైకోర్టుకు క్షమాపణలు చెప్పారు. వివేక్ అగ్నిహోత్రి, ఆనంద్ రంగనాథన్, న్యూస్ పోర్టల్ స్వరాజ్యపై హైకోర్టు ఎక్స్‌పార్టే సుమోటుగా కేసు నమోదు చేసింది.

పాటిస్తాం

## జి-7 నిర్ణయ ప్రభావం రష్యా నుంచి చమురు కొనుగోలుపై ఉండదు



ఉక్రెయిన్‌లో యుద్ధానికి ఆర్థిక సహాయం చేసే మాస్కో సామర్థ్యాన్ని పశ్చిమ దేశాలు పరిమితం చేసే నేపథ్యంలో జి-7 దేశాలు సముద్రంలో రష్యా చమురుపై బ్యారెల్ 60 డాలర్ల ధర పరిమితిని ప్రారంభించింది. అయితే ఈ చర్యకు కట్టుబడి ఉండనని క్రెమ్లిన్ స్పష్టం చేసింది. మే నుంచి చౌకైన రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్న భారతదేశం, ఇంధన భద్రతను పరిరక్షించడానికి రష్యా చమురును కొనుగోలు చేయాలని సూచించింది. ధరల పరిమితిని విధించే జి-7 చర్య ద్వారా భారత్ ఇంధన వనరుల ప్రాధాన్యతలు ప్రభావితం కావు.

సమస్యలపై..

## కేంద్ర ప్రభుత్వ అఖిలపక్ష సమావేశం

కేంద్ర ప్రభుత్వ అఖిలపక్ష సమావేశం మంగళవారం ప్రారంభమైంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష నేతలు భేటీ అయ్యారు. సమావేశాలకు సహకరించాల్సిందిగా ప్రభుత్వం పార్టీలను కోరనున్నట్టు తెలుస్తోంది. అఖిలపక్షాన్ని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడనున్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమార్, టీఆర్ఎస్ తరపున కేశవరావు, పలువురు ఎంపీలు పాల్గొననున్నారు.

బ్రిటన్‌కు ఈ-వీసా విధానాన్ని భారత్ పునరుద్ధరించింది. భారతీయ వీసా వెబ్‌సైట్‌లో ఈ వారం నుంచి ప్రయాణికులు దరఖాస్తు చేసుకోవడం ప్రారంభించాలి.

-దొరైస్వామి, యూకేలో భారత్ హై కమిషనర్





LISTEN

రష్యాపై ఉక్రెయిన్ పోరాటానికి మద్దతుగా సైనిక, ఆర్థిక సాయం పంపడాన్ని అమెరికా కొనసాగించాలని రోనాల్డ్ రీగన్ ఇనిస్టిట్యూట్ సర్వేలో మెజారిటీ అమెరికన్లు అభిప్రాయపడ్డారు

# ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సాయాన్ని కొనసాగిద్దాం: అమెరికన్లు

రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఉక్రెయిన్ ప్రజలకు సైనిక, ఆర్థిక సాయాన్ని పంపడాన్ని అమెరికా కొనసాగించాలని 57 శాతం అమెరికన్లు అభిప్రాయపడ్డారు. రోనాల్డ్ రీగన్ ఇనిస్టిట్యూట్ చేసిన వార్షిక సర్వేలో 33 శాతం మంది మాత్రమే అమెరికా సంఘర్షణపై ఎక్కువ ఖర్చు చేయలేదని, ఘర్షణ వైఖరితో రష్యాను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని నమ్మారు. రష్యాను 82 శాతం మంది శత్రువుగా, ఉక్రెయిన్‌ను 76 శాతం అమెరికన్లు మిత్రదేశంగా పరిగణించారు. చైనా దేశాన్ని అమెరికాకు అతిపెద్ద ముప్పు తల పెట్టే దేశంగా పరిగణిస్తున్నామని సర్వేలో పాల్గొన్న అధిక సంఖ్యాకులు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో తైవాన్ దేశాన్ని చైనా ఆక్రమించే ముప్పుపై 70 శాతం మంది ఆందోళన చెందారు. శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పుడు తైవాన్‌ను నియంత్రించడానికి బలాన్ని ఉపయోగించే హక్కును బీజింగ్ వదులుకోదని ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. తమ సార్వభౌమాధికారంపై వెనక్కి తగ్గబోమని, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అంశాల్లో రాజీపడేది లేదని తైవాన్ ప్రతిస్పందించింది. తైవాన్‌కు సమీపంలో అమెరికా సైనిక ఉనికిని పెంచింది. ద్వీపానికి ఎక్కువ ఆయుధ విక్రయాలతో తైవాన్‌పై చైనా దండయాత్రను అరికట్టడానికి ద్వైపాక్షిక మద్దతు ఇస్తోంది. సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది(54 శాతం) అమెరికాతో తైవాన్ సంబంధాలు నెరపడానికి స్పష్టమైన వ్యూహం లేదన్నారు.

మహా ఘోరం

### 300 మంది ఊచకోత

తూర్పు కాంగోలో తిరుగుబాటు దారులు జరిపిన ఊచకోతలో 300 మంది మృతిచెందారు. గత వారం తూర్పు డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో కిషిషే గ్రామస్తులపై దాడి జరిగిందని, ఇందుకు ఎం 23 తిరుగుబాటు బృందమే బాధ్యత వహించాలని పరిశ్రమ మంత్రి జూలియన్ పలుకు తెలిపారు. తిరుగుబాటు బృందం ఊచకోత ఆరోపణలను తిరస్కరించింది. మరణాలపై పౌర సమాజం నుంచి సేకరించిన వివరాలను ఉటంకించారు.

### 33 మంది సజీవ సమాధి

కొలంబియాలోని ప్యూబ్లో రికోలో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడి 33 మంది సజీవ సమాధి అయ్యారని, మరో తొమ్మిది మందిని రక్షించామని అధికారులు తెలిపారు. అధ్యక్షుడు గుస్తావో పెట్రో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజధాని బొగోటాకు వాయువ్య దిశలో 230 కి.మీ దూరంలో ఉన్న రిసరాల్డా ప్రావిన్స్‌లోని ప్యూబ్లో రికో, శాంటా సిసిలియా గ్రామాల మధ్య బస్సుపై కొండచరియలు పడడంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉంది.



రష్యా-ఉక్రెయిన్‌ను అనుసంధానించే క్రిమియా వంతెనను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పరిశీలించారు. పేలుళ్లకు దెబ్బతినడంతో వంతెనకు మరమ్మతులు చేసి, రాకపోకలు పునరుద్ధరించారు. మెర్సిడెస్ వ్యాన్‌ను వంతెన మీదుగా పుతిన్ నడిపారు. పేలుడుకు ఉక్రెయిన్ కారణమని రష్యా ఆరోపించిన విషయం విదితమే.

దెబ్బకు దెబ్బ

## రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి..ముగ్గురు సైనికుల మృతి

రష్యాలోని రియాజాన్ నగరానికి సమీపంలోని డయాగిలేవో ఎయిర్ ఫీల్డ్, సరతోవ్ ఒబ్లాస్ట్ ప్రాంతంలోని ఎంగెల్స్-1 వైమానిక స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసిందని, ముగ్గురు సైనికులు మరణించారని, మరికొందరు గాయపడ్డారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాడిని ఉక్రెయిన్ ధ్రువీకరించలేదు



ఉపశమనం..

## చైనాలో కొంతమేర జీరో కొవిడ్ ఆంక్షల సడలింపు

కరోనా కట్టడికి చైనా అనుసరిస్తున్న జీరో కొవిడ్ ఆంక్షలను కొంత మేర ప్రభుత్వం సడలించింది. కొత్తగా వ్యాపిస్తున్న వేరియంట్లు బలహీనమైనవని, ఆంక్షలను సడలిస్తున్నట్లు తెలిపింది. జీరో కొవిడ్ పేరుతో విధిస్తున్న సుదీర్ఘ లాక్‌డౌన్‌లను చైనీయులు కొన్నాళ్లుగా వ్యతిరేకిస్తున్నారు. బీజింగ్, షాంఘై సహా పలు నగరాల్లో నిరసనలు పెల్లుబికాయి. దేశాధ్యక్షుడు రాజీనామా చేయాలన్న డిమాండ్లు పెరిగాయి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'శేష్ నాకు మంచి స్నేహితుడు. తనకు కథ చెబితే ఎన్నో ప్రశ్నలు వేస్తాడు. లోపాలను చెబుతాడు. అలా చేయడం వల్లే వరుస హిట్‌లు అందుకుంటున్నాడు. తనకు విజయం వస్తే నాకు వచ్చినట్లే భావిస్తా.'
– సత్యదేవ్, సినీ నటుడు





9

సమంత నటించిన 'యశోద' సినిమా ఓటీటీ డేట్‌కు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రం డిసెంబర్ 9 నుండి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తుంది.



## బాలకృష్ణకు జోడీగా టాక్సీవాలా హీరోయిన్

యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న వీరసింహారెడ్డి సినిమా సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. గోపిచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ చిత్రం తర్వాత బాలయ్య అనిల్ రావిపూడితో సినిమా చేయనున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక జవాల్కర్‌ను మేకర్స్ ఎంపిక చేశారట. ఇటీవలే చిత్రబృందం ప్రియాంకను సంప్రదించగా. ఆమె కూడా వెంటనే ఓకే చెప్పిందట. ఇక ఇప్పటికే ప్రియాంక ఫోటో షూట్ కూడా నిర్వహించినట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. తండ్రీ కూతురు సెంటిమెంట్‌తో సాగే ఈ సినిమాలో బాలయ్య కూతురుగా శ్రీలీల నటించనుంది. షైన్ స్క్రీన్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు.



## ఆర్ఆర్ఆర్‌కి మరో అంతర్జాతీయ పురస్కారం

ఆర్‌ఆర్‌ఆర్‌తో టాలీవుడ్ సినిమాను రాజమౌళి ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్ళాడు. ఇటీవలే జక్కన్న ఉత్తమ దర్శకుడిగా 'ది న్యూయార్క్ ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్' అవార్డును అందుకున్నాడు. తాజాగా ఈ సినిమా మరో అరుదైన అవార్డును గెలుచుకుంది. హాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా భావించే HCA స్పాట్‌లైట్ అవార్డును ఆర్‌ఆర్‌ఆర్ బృందం గెలుచుకుంది. దీనితో పాటుగా అట్లాంటా ఫిల్మ్ క్రిటిక్స్ సర్కిల్ ఈ ఏడాదికిగాను ఉత్తమ అంతర్జాతీయ సినిమా అవార్డుకు ఆర్‌ఆర్‌ఆర్ మూవీని ఎంపిక చేసింది. ఇలా వరుసగా ఆర్‌ఆర్‌ఆర్‌కు హాలీవుడ్ నుండి అవార్డులు రావడంతో టాలీవుడ్ ప్రేక్షకులు సంబరాలు చేసుకుంటున్నారు.

# క్రీడలు



భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ వన్డే మ్యాచ్ డిసెంబర్ 7న జరగనుంది.



## టీమిండియా ఆటగాళ్లకు ఐసీసీ షాక్.. మ్యాచ్ ఫీజులో కోత

బంగ్లా చేతిలో తొలి వన్డేలో ఓడిన టీమిండియాకు ఐసీసీ షాకిచ్చింది. ఫస్ట్ వన్డేలో స్లో ఓవర్ రేటు కారణంగా భారత జట్టుపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 80 శాతం కోత విధించింది. ఐసీసీ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో ఎన్ని ఓవర్లు తక్కువగా వేస్తే ఒక్క ఓవర్‌కు 20 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధిస్తారు. బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో టీమిండియా 4 ఓవర్లు తక్కువగా వేయడంతో 80 శాతం కోత విధిస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x బంగ్లాదేశ్
(ఉ.11.30 నుంచి)

# జపాన్‌కు క్రొయేషియా చెక్

## 3-1తో జపాన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి



పెనాల్టీని అడ్డుకుంటున్న లివకొవిచ్

జపాన్ భయపెట్టినా ఆ జట్టు తగ్గలేదు. క్రొయేషియా తన అనుభవాన్నంతా రంగరించి. తనలోని అత్యుత్తమ ఆటను వెలికితీసి. ఒత్తిడిని చిత్తుచేస్తూ విజయాన్ని అందుకుంది క్రొయేషియా. సోమవారం నువ్వానేనా అన్నట్లు సాగిన ప్రిక్వార్టర్స్‌లో ఆ జట్టు పెనాల్టీ షూటౌట్లో జపాన్‌పై విజయం సాధిందింది. ఫిఫా వరల్డ్‌కప్‌లో అండర్‌డాగ్‌గా బరిలోకి దిగి సంచలనాలు చేసిన జపాన్‌కు క్రొయేషియా చెక్ పెట్టింది. సోమవారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో పెనాల్టీ షూటౌట్‌లో 3-1తో జపాన్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. రెగ్యులర్ టైమ్‌లో ఇరు జట్లూ చెరో గోల్‌తో 1-1తో సమంగా నిలిచాయి. జపాన్ తరపున డైజెన్ మీడా (43వ ని.) గోల్ చేయగా. ఇవాన్ పెరిసిచ్ (55వ ని.) క్రొయేషియాకు గోల్ అందించాడు. ఎక్స్‌ట్రా టైమ్‌లో మరో గోల్ రాకపోవడంతో విన్నర్‌ను తేల్చేందుకు పెనాల్టీ షూటౌట్ నిర్వహించారు. ఇందులో క్రొయేషియా కేక పుట్టింది. 1,3,4వ ప్రయత్నాల్లో పసాలిచ్, బ్రొజోవిచ్, వ్లాసిచ్ స్కోరు చేశారు. జపాన్ తరపున రెండో ప్రయత్నంలో అసనో ఒక్కడే స్కోరు చేశాడు. మరో మూడు ప్రయత్నాలను క్రొయేషియా కీపర్ లివకొవిచ్ అడ్డుకున్నాడు. మ్యాచ్‌లోనూ జపాన్ నాలుగు పెనాల్టీల్లో మూడింటిని సేవ్ చేసి హీరోగా నిలిచాడు.

చైతన్యరథం



రాష్ట్రంలో నూతనంగా ఉద్యోగావకాశాలు కల్పించడం లేదు. పరిశ్రమలను వెళ్లగొడుతున్నారు. ఈ స్థితిలో 2.50 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం దారుణం.

– పట్టాభిరాం, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి

వసంతాల తెలుగుదేశం

# అన్ని రంగాల్లో అధోగతి : గోరంట్ల

ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయని, మరీ ముఖ్యంగా రోడ్ల దుస్థితి దయనీయంగా తయారైందని రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని పార్టీ నేతలతో కలిసి నిర్వహించారు. ప్రభుత్వ వైఖరికి ఆర్టీసీ వ్యవస్థ మొత్తం చతికిలపడిందని, పాత బస్సులకు అతుకులు పెట్టుకుని వ్యవస్థను నడిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్ డ్రైవర్లను ఘనంగా సత్కరించారు. అనంతరం బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మోరంపూడి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.





## రుజువు చేస్తారా, పారిపోతారా?: లోకేష్ సవాల్

తనపై చేసిన ఆరోపణలను 24 గంటల్లోగా రుజువు చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్‌తో పాటు వైసీపీ నాయకులు అందరూ సవాల్‌ను స్వీకరించాలని అన్నారు. లేనిపక్షంలో ప్యాలెస్ పిల్లితో పాటు, ఇతర పిల్లులన్నీ పారిపోయినట్టు భావించాల్సి వస్తుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవని లోకేష్ అన్నారు. వైసీపీ నాయకుల మాదిరిగానే నాయకులంతా అవినీతిపరులేనని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ అధినేత చంద్రబాబుపై, తనపైన ఎన్నో ఆరోపణలు విచారణలు చేశారన్నారు. ఏ ఒక్కటీ రుజువు కాలేదని చెప్పారు. ఇన్సైడర్ ట్రేడింగ్, ఫైబర్ గ్రిడ్, ఐటీ సంస్థలకు రాయితీలు, వంటి విషయాలలో బురద చల్లారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆదాయానికి మించి ఆస్తులు కలిగివున్నారంటూ వైసీపీ నాయకులు నానా యాగీ చేస్తే, దానిని కోర్టు కొట్టివేసిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. పాలన చేతగాక అన్నిరంగాలలో విఫలమై, ప్రజల దృష్టి మరల్చేందుకు వైసీపీ చౌకబారు ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నారు.

## సంక్షిప్తం

### పర్యటన

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు ఈ నెల 8న పొన్నూరులో పర్యటించనున్నారు. నారాకోడూరు నుంచి రోడ్ షో నిర్వహిస్తారు. 9వ తేదీన పొన్నూరులో మైనార్టీలతో సమావేశం కానున్నారు.

### అన్న క్యాంటీన్

తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో తాలూకా ఆఫీస్ సెంటర్ అన్న క్యాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

### ఉద్రిక్తత

రామకుప్పంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్రిక్తత నెలకొంది. అంబేద్కర్ వర్థంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించేందుకు వచ్చిన దళిత సంఘాలను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత తలెత్తింది. ఆ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు.

### విచారణ

పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజ్ కేసులో మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు పిటిషన్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. చిత్తూరు సెషన్స్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేస్తూ ధర్మాసనం వెల్లడించింది. మళ్లీ విచారించి 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని సెషన్స్ కోర్టుకు ఆదేశించింది. చిత్తూరు మెజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన బెయిల్‌ను సెషన్స్ కోర్టు రద్దు చేసింది.



LISTEN

తెనాలిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభమై 100 రోజులు పూర్తయిన సందర్భంగా పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

### నిరసన

## రాజ్యాంగాన్నీ అపహాస్యం చేస్తున్నారు : గద్దె



భారత రాజ్యాంగాన్ని కూడా జగన్ లాంటి వారు తుంగలో తొక్కి రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ విమర్శించారు. మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా 2వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. స్థానికుల నుంచి సమస్యలను నమోదు చేసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం కె.తవిటి నాయుడుకు, గూటాల జేమ్స్‌కు రిక్షా బండిని, ఇంటి మరమ్మతుల నిమిత్తం ఆర్థికసాయాన్ని అందజేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

### దగా

## గుంటూరులో 'ఇదేం ఖర్మ బీసీలకి'

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని బీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం 'ఇదేం ఖర్మ బీసీలకి' కార్యక్రమం జరిగింది. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైసీపీ పాలనలో బీసీలు దగాకు గురయ్యారని విమర్శించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



# జగన్ పెడుతున్నది బీసీ ద్రోహుల భజన సభ

## ◆ చంద్రబాబు వస్తేనే బీసీల జీవితాల్లో వెలుగు
## ◆ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



ఈ నెల 7న విజయవాడలో జగన్మోహన రెడ్డి పెట్టేది బీసీ ద్రోహుల భజన సభ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు వస్తేనే బీసీల జీవితాల్లో వెలుగులని చెప్పారు. జగన్ రెడ్డి బీసీలకు చేసిన దగా, ద్రోహాన్ని నిరసిస్తూ మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను అచ్చెన్నాయుడు ప్రారంభించారు. టీడీపీకి చెందిన బీసీ అగ్రనేతలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడారు. బీసీల ద్రోహి కాబట్టే, బీసీల సభకు జగన్ రెడ్డి సరైన పేరు కూడా పెట్టలేకపోయాడని అచ్చెన్నాయుడు అన్నారు. మూడున్నరేళ్లలో ఒక్క బీసీకైనా జగన్ న్యాయం చేశాడా అని ప్రశ్నించారు. 34 శాతం బీసీ రిజర్వేషన్లు, 24 శాతానికి తగ్గించి 16,800 స్థానిక సంస్థల పదవుల్ని బీసీలకు లేకుండా చేసినందుకు జగన్ బీసీ సభ పెడుతున్నాడా అని అడిగారు. టీడీపీ ప్రభుత్వం బడ్జెట్లో బీసీ సంక్షేమానికి రూ.38 వేల కోట్లు కేటాయించి, రూ.32 వేల కోట్లు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. మరి జగన్ రెడ్డి మూడున్నరేళ్లలో ఎంత ఖర్చు చేశారో చెప్పే ధైర్యం ఉందా అని అడిగారు. ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసినా బలహీనవర్గాలు తనకు, తన తండ్రికి సహకరించలేదన్న అక్కసు జగన్ నరనరాల్లో ఉందన్నారు. 56 మంది బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, 652 మంది డైరెక్టర్లు, బీసీలకు ఏం చేశారని ప్రశ్నించారు. రెండేళ్లు పదవిలో ఉండి, రూ.36 కోట్ల ప్రజల సొమ్ము తినేశారన్నారు. తెలుగుదేశం అంటే బీసీలు, బీసీలంటే తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాతే రాష్ట్రంలోని బలహీన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభించిందన్నారు. 40 ఏళ్ల టీడీపీ సుదీర్ఘ ప్రయాణంలో నిరంతరం పార్టీకి అండదండగా నిలిచింది బలహీన వర్గాలేనన్నారు. 2.14 కోట్ల మంది బీసీలుంటే, 47 లక్షల మందికి అరకొరసాయం చేస్తే ఉద్ధరించినట్లా అని అడిగారు. చంద్రబాబు హయాంలో బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనా కేంద్రాలుగా విలసిల్లాయని తెలిపారు. మూడున్నరేళ్ల తన పాలనలో జగన్‌రెడ్డి ఒక్క బీసీకి, ఒక్క పైసా రుణమైనా ఇచ్చాడా అని అడిగారు. ఒక్కరికైనా స్వయం ఉపాధి కల్పించాడా అని ప్రశ్నించారు. బీసీలకు గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దుచేశాడన్నారు. చంద్రబాబు సబ్ ప్లాన్ పెట్టి రూ.34 వేల కోట్ల నిధులిస్తే, జగన్ రాగానే ఆ నిధులు దారి మళ్లించినట్లు చెప్పారు. చంద్రబాబు ఆదరణ పథకం కింద చేతి, కుల వృత్తుల వారికి సాయం చేసేందుకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు, పరికరాలు పంపిణీ చేశారని, మిగిలిన పరికరాలన్నీ జగన్ రెడ్డి వచ్చాక గోదాముల్లో తుప్పుపట్టి పోతున్నట్లు వివరించారు.

### బీసీ నేతలపై తప్పుడు కేసులు

బీసీల మేధోసంపత్తి, వాక్చాతుర్యం చూసి ఓర్వలేక బీసీ నేతలపై జగన్ తప్పుడు కేసులు పెట్టి, వారిని జైళ్లకు పంపుతున్నాడన్నారు. టీడీపీలో ఉన్నామన్న అక్కసుతో తనతో సహా ఎంతో మంది టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించి, రాక్షసానందం పొందాడని మండిపడ్డారు. ముఖ్యమైన పదవులు, నిధులున్నస్థానాలను తన సామాజిక వర్గానికి కట్టబెట్టిన జగన్ రెడ్డి, ఉత్సవ విగ్రహాల్లాంటి పదవులు, పైసా నిధులులేని కార్పొరేషన్లను బీసీలకు ఇచ్చాడని చెప్పారు. బలహీనవర్గాల గౌరవం, ఆత్మాభిమానాన్ని జగన్ రెడ్డి నడిబజారులో పడేసినా స్పందించలేని దుస్థితిలో బీసీ మంత్రులు ఉన్నారన్నారు.

### బీసీల సభ కూడా అట్టర్ ఫ్లాపే

బీసీల కోసం జగన్ రెడ్డి 'జయహో బీసీ' కార్యక్రమం పెట్టాడని, ఆ పేరు ఎవరిదని ప్రశ్నించారు. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీల కోసం రాజమహేంద్రవరంలో నిర్వహించిన సభకు ఆ పేరు పెట్టినట్లు తెలిపారు. బస్సులు పెట్టి, భోజనాలు పెడతామని చెప్పి, వేల మందిని తరలించడానికి ప్రయత్నిస్తున్నారు. రాయలసీమలో గర్జన అని 10 రోజులు మంత్రులంతా అక్కడే ఉండి, వందల కోట్ల డబ్బు కుమ్మరించి ప్రచారంచేసి, బలవంతంగా ప్రజల్ని తరలించినా, ఆ కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. బీసీల సభ కూడా అట్టర్ ఫ్లాప్ కాబోతోందని అచ్చెన్నాయుడు చెప్పారు.



### జగన్‌రెడ్డి పాలనకు చెరమగీతం పాడుతాం: కొల్లు రవీంద్ర

జగన్ రెడ్డి బీసీ దగాను ఎండగట్టేందుకు 54 సాధికార కమిటీలు ఏర్పాటు చేశామని, ఆ కమిటీలతో బండెనక బండి కట్టి 54 బండ్లు కట్టి జగన్ రెడ్డి పాలనకు చెరమగీతం పాడుతామని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. జగన్ రెడ్డి పెడుతున్నది బీసీ మహాసభ కాదు... బీసీ ద్రోహుల భజన సభ అన్నారు. రాష్ట్రంలో దాదాపు 140 బీసీ కులాలుంటే, ఏ కులానికి ఏం సాయం చేశాడో, కులాలవారీగా ఎందరు బీసీలకు, ఎలాంటి సాయం చేశాడో జగన్ రెడ్డి చెప్పగలడా అని ప్రశ్నించారు. టీడీపీ అమలుచేసిన పథకాలు రద్దు చేయడం బీసీ సంక్షేమమా అని అడిగారు. జీవో నెంబరు 217తో మత్స్యకారుల జీవితాల్ని రోడ్డునపడేసింది జగన్ రెడ్డి కాదా? ఫీజురీయింబర్స్ మెంట్ కింద 16 లక్షల మంది విద్యార్థులు టీడీపీ ప్రభుత్వంలో లబ్ధిపొందితే, జగన్ రెడ్డి వచ్చాక ఆ సంఖ్య 10 లక్షలకు తగ్గించడం ద్రోహం కాదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, స్టడీ సర్కిళ్లు, స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు పెట్టి విద్యాపరంగా ప్రోత్సాహం అందించామన్నారు. నేడు కేసులు పెట్టి బీసీ నేతల్ని భయపెట్టి, తన చెప్పు చేతల్లో పెట్టుకోవాలని జగన్ రెడ్డి చూస్తున్నాడన్నారు.

### ఏం సాధించావని 175 స్థానాలు వస్తాయి: అయ్యన్నపాత్రుడు



వైసిపి నేతలు ఏం సాధించారని 175 స్థానాలు వస్తాయో చెప్పాలని టీడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. జగన్ పాలనలో అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. 'హింసించే రాజు పులకేశి' సినిమా చూస్తే జగనే గుర్తొచ్చాడని చెప్పారు. జగన్ కూడా ఆ సినిమా ఒకసారి చూస్తే తాను ఎంతటి మూర్ఖుడో అర్థమవుతుందన్నారు. 'బీసీ గర్జన' ఎందు కోసం పెడుతున్నారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 34 శాతం బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించినందుకా? 26 మందిని హత్య చేసినందుకా? వందలాది మందిపై దాడులు చేసి, అక్రమ కేసులు పెట్టినందుకా సభ పెట్టేది అని ప్రశ్నించారు. పదవులు రెడ్లకు, పనికిమాలిన స్థానాలు బీసీలకా అని అడిగారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో ఎందరు బీసీలున్నారు? యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్లలో ఎంతమంది బీసీలు ఉన్నారు? పరిపాలించడం చేతగాని వ్యక్తికి 54 మంది సలహాదారులా? ఆ సలహాదారుల్లో ఒక్కరైనా బీసీ ఉన్నారా అని అడిగారు. బీసీలు జగన్ కు సమాధికట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అయ్యన్నపాత్రుడు హెచ్చరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# బీసీలపై వైసిపి కపట ప్రేమ



### బీసీలకు 90 స్థానాలిచ్చి చరిత్ర సృష్టించిన టీడీపీ: కళా వెంకట్రావు

1983లో తెలుగుదేశం పార్టీ బీసీలకు 90 స్థానాలిచ్చి చరిత్ర సృష్టించినట్లు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కళా వెంకట్రావు చెప్పారు. బీసీల బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం పార్టీ అన్నారు. మండల వ్యవస్థ తీసుకొచ్చి, బీసీలను రాజకీయంగా పైకి తెచ్చింది తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. బీసీలు రాజకీయంగా ఎదగడం కోసం ఏం చేయాలనే దానిపై టీడీపీ ప్రభుత్వం 1986లో మంత్రుల కమిటీ వేసిన విషయం గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్లతోపాటు, బీసీలకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది ఎన్టీఆర్, చంద్రబాబులేనని చెప్పారు. దేశంలో తొలుత పింఛన్ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ, స్వర్గీయ అన్న ఎన్టీఆర్ లేనన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఉన్నప్పుడే మండల్ కమిషన్ ఏర్పాటైనట్లు తెలిపారు. దళితులు, బలహీనవర్గాలకు శాశ్వత ఇళ్లు కట్టించింది టీడీపీనేని తెలిపారు.

### బీసీ ద్రోహి జగన్మోహన్‌రెడ్డి: బుద్దా వెంకన్న

బీసీ ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. వైసీపీకి దమ్ము, ధైర్యం ఉంటే జయహో బీసీ సభలో ఈ మూడున్నరేళ్లలో దోచుకున్న దోపిడీ సొమ్ము వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రలో ఎక్కువ శాతం నివసించే బీసీలను దోచుకోడానికి విజయసాయిరెడ్డిని జగన్‌రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమించాడన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలో రూ.50 వేల కోట్ల ఆస్తులను విజయసాయి దోచుకున్నాడని మండిపడ్డారు. బీసీల సమాధులపై పునాదులు వేసుకున్న చరిత్ర వైఎస్ కుటుంబానిదన్నారు. బీసీ కులానికి చెందిన వ్యక్తి జింకా వెంకట నర్సయ్య దగ్గర రోజువారీ కూలీగా చేరిన రాజారెడ్డి అతన్నే చంపాడని చెప్పారు. అయ్యన్న పాత్రుడు, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర సహా పలువురు బీసీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలు పాల్జేశారన్నారు. జగన్‌రెడ్డి బీసీలకు చేసిన అన్యాయానికి వ్యతిరేకం గా కలెక్టరేట్ల ఎదుట నిరసన తెలుపుతా మని బుద్ధా వెంకన్న హెచ్చరించారు.

### టీడీపీ స్థాపన తర్వాతే బీసీలకు స్వాతంత్ర్యం: రెడ్డి సుబ్రమణ్యం

1983లో టీడీపీ స్థాపన తర్వాత బీసీలకు స్వాతంత్ర్యం వచ్చిందన్నది ఎవరూ కాదనలేని నిజం అని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం అన్నారు. అన్న ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఇస్తే, వాటిని చంద్రబాబు 34శాతానికి పెంచినట్లు గుర్తుచేశారు. కానీ, జగన్ వాటిని 24 శాతానికి కుదించి 16,800 పదవులు లేకుండా చేసి, ఇప్పుడు జయహో బీసీ పెడుతున్నాడా అని మండిపడ్డారు. ఆదరణ పథకం రద్దు చేసి 124 కుల వృత్తులకు చెందిన 964 కోట్ల విలువైన 341 రకాల పనిముట్లను తుప్పు పట్టించాడన్నారు. పేరుకి పది మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చి వారిపై రెడ్లతో పెత్తనం చేయిస్తున్నారని తెలి పారు. బీసీలకు చెందిన 8వేల ఎకరాల అసైన్డ్ భూములనులాక్కున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రివర్గంలో బీసీలకు సరైన ప్రాతి నిధ్యం కల్పించడంతోపాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాం డ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి.కె. పారసారది, విశాఖపట్నం పార మెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ సుందర్ శేషు, నిమ్మల శేషయ్య తదితరులు ఉన్నారు.



### టీడీపీ, బీసీలు అవిభక్త కవలలు: దువ్వారపు రామారావు

టీడీపీ, బీసీలు అవిభక్త కవలలని, వేరుచేయడం అసాధ్యం అని టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అన్నారు. అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించినప్పటి నుంచి బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది బీసీ నేతలకు రాజకీయ జీవితం ఇచ్చారన్నారు. బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది రూ.10 వేల కోట్ల చొప్పున కేటాయించారని అన్నారు. అత్యంత వెనుకబడిన 32 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనని చెప్పారు.






# అంబేద్కర్‌కు టీడీపీ ఘన నివాళి

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు తెలుగుదేశం పార్టీ ఘనంగా నివాళులర్పించింది. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. సమసమాజాన్ని కోరుకున్న అంబేద్కర్ కలల్ని బుగ్గిపాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక్క రెడ్డి సామాజివర్గం



అభివృద్ధే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందని, ఇదేంటని ప్రశ్నించిన వారిని క్రూరంగా చంపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకం రాజ్యమేలుతోందన్నారు. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన ప్రాథమిక హక్కులను జగన్మోహన్ రెడ్డి కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు భావాలను వ్యక్తపరుచుకునే అవకాశం లేకుండా వైసీపీ రౌడీలు, గూండాలు దాడులు చేస్తుంటే..వాటిని ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అరాచక శక్తులపై తెలుగుదేశంపార్టీ నిరంతర పోరాటం చేస్తోందని తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమికహక్కులు రాష్ట్రంలో అమలుచేసేందుకు, ప్రజలు స్వేచ్ఛగా సమాన అవకాశాలు అందిపుచ్చుకునేలా టీడీపీ ప్రయత్నం చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు టీడీపీ కట్టుబడి పనిచేస్తుందని అచ్చెన్నాయుడు ప్రకటించారు. పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, నక్కా ఆనంద్ బాబు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు అనగాని సత్యప్రసాద్,ఏలూరి సాంబ శివరావు, ఎమ్మెల్సీలు పర్చూరి అశోక్ బాబు, బచ్చుల అర్జునుడు, ఇతర నేతలు బొండా ఉమామహేశ్వరరావు, బుద్దా వెంకన్న, రెడ్డి సుబ్రహ్మణ్యం, దువ్వారపు రామారావు, ఏఎస్ రామకృష్ణ, బీకే పార్థసారథి, పల్లా శ్రీనివాసరావు, బుచ్చి రాంప్రసాద్, శేషు, సయ్యద్ రఫీ, ఎం.ఎస్.రాజు, జి.కోటేశ్వరరావు, సునీల్, హసన్ బాషా, నాగేంద్రకుమార్, డాక్టర్ నిమ్మల శేషయ్య, వీరంకి గురుమూర్తి, దారపనేని నరేంద్రబాబు తదితరులు నివాళులర్పించారు.